జిల్లావాసులకు అమెరికా హానర్ అవార్డు

అవార్డులు అందుకుంటున్న శంకర్, ఫకృద్దీన్

కురవి/మరిపెడ, నవంబర్ 30: వరల్డ్ ఫొటోగ్రఫీ డే-2024ను పురస్కరించుకుని ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా ఆధ్వర్యంలో అందజేసే ప్రతిష్టాత్మక అమెరికా హానర్ అవార్డులు జిల్లాకు చెందిన ఇద్దరికి దక్కాయి. కురవి మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఎర్రబోయిన శంకర్, మరిపెడకు చెందిన ఆర్ట్ ఫొటోగ్రాఫర్ షేక్ ఫకృద్దీన్ వీటిని ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఏపీలోని నాగార్జున యూనివర్సిటీలో ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ రామ్మోహన్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డులకు ప్రపంచ వ్యాప్తంగా 28 మందికి, దేశంలో 11 మందికి అందజేశారు. అందులో ఇద్దరు జిల్లా వాసులే కావడంతో స్థానికులు, ఫొటో గ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

దళితుల భూములకు రక్షణ కల్పించాలి

హక్కు పత్రాలను చూపుతున్న దళిత రైతులు

మహబూబాబాద్ రూరల్ నవంబర్ 30 : కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించాలని దళితులు దాసరి రాములు, వెంకటయ్య, శ్రీనివాస్, ఆరెంపుల రాములు, ధర్మారపు ఎల్లయ్య, పుచ్చకాయల అనిల్, అశోక్ బాలకృష్ణ కోరారు. శనివారం పట్టణంలోని అనంతారం రోడ్డులో ఉన్న దళిత భూముల వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 1954లో 253 సర్వే నెంబర్‌లో 28 మంది దళిత కుటుంబాలకు ప్రభుత్వం ఇనాం భూములను ఇచ్చిందన్నారు. అప్పటి నుంచి వాటిని సాగు చేసుకుంటున్నామని, ఐదేళ్ల క్రితం పట్టాలు కూడా రావడంతో ఫెన్సింగ్ వేసుకున్నామన్నారు. అయితే, మానుకోట మున్సిపల్ కమిషనర్ కావాలనే తమ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాడని, ఎలాంటి సమాచారం, నోటీసు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు ఫెన్సింగ్ కూల్చివేశారన్నారు. వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

కేసముద్రం, నవంబర్ 30 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని, అమరులైన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం, రూ.10లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మాంకాల కట్టమల్లు, షేక్ ఖాదర్, దామరకొండ ప్రవీణ్‌కుమార్, దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, వేల్పు రేవంత్, బాబు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల కొమురయ్య, పరమేశ్వర్, అశోక్, చంద్రకళ పాల్గొన్నారు.

'ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం'

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30 : ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రామయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రమోషన్‌లో తీసుకొచ్చిన కొత్త విధానాల వల్ల అన్ని కేటగిరీల్లో ఎస్సీ, ఎస్టీ టీచర్లకు ఎక్కువ నష్టం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, లచ్చిరాం, సిరి నాయక్, శంకర్, రామ్‌దాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Senior Business Development Manager with Hospital Exeperience for a Reputed Hospital. Cont: 9347483888
NTW-000

★Wanted Assistant Doctors, Accountants, Front Office, Executive, Insurance Executives, Lift Boys, for a Reputed Hospital Cont: 9949499959, 7337222112
NTW-000

★Next VV Marketers Private Limted. We are hiring Solar Technicians. Quali: ITI/Diploma, Experience Freshers also can apply. Cont: 9618290901.
NTW-000

CHANGE OF NAME

I, **Botla Hepshiba Rani** (New name) previously called **D. ephceeba Rani** (old name) R/o H.No. 4-6-115/1, Dharmakncha, Jangaon-506167. TG, India and solemnly declare.

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

BUSINESS OFFER

★**బియ్యం, ధాన్యం, వడ్లు టన్నులు టన్నులు** కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కేసీఆర్ హయాంలో విద్య, వైద్యానికి పెద్ద పీట

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- పాఠశాల స్థాయిలోనే నైపుణ్యం పెంపొందించుకోవాలి
- జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్‌రావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30 : పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి ఆమె హాజరయ్యారు. మొదటగా వైజ్ఞానిక ప్రదర్శనలో డీఈవో రవీందర్ రెడ్డి, ఎంఈవోలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే ఆదర్శ పాఠశాలలకు కేంద్రం నిధులను నిలివేసిందన్నారు. దీంతో కేసీఆర్ ప్రభుత్వమే అన్ని రకాల నిధులను సమకూర్చి విద్యను అందించినట్లు తెలిపారు. కేసీఆర్ గ్రామాల్లో ఉన్న పేద విద్యార్థుల కోసం అనేక గురుకులాలను తీసుకొచ్చారన్నారు. విద్య, వైద్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం రెండు కండ్లుగా భావించి సౌకర్యాలు కల్పించిందన్నారు. గతంలో ఉన్న విద్యా విధానానికి ప్రస్తుత విద్యకు చాలా తేడా వచ్చిందన్నారు. ఇప్పటి విద్యార్థులు టీచర్లను భయపెట్టే స్థాయికి ఎదగారన్నారు. దీని వల్ల సమాజ విలువలు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ గిరిజన, ఆశ్రమ, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, గురుకులాల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. ప్రస్తుతం అనేక చోట్ల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అవుతోందన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాల దశలోనే లక్ష్యం వైపుగా కష్టపడాలన్నారు. పది రోజులుగా రాష్ట్రంలో పలు హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గురుకులాల విద్యార్థులకు మంచి వసతులు కల్పించిందన్నారు. ప్రస్తుతం ఎక్కడా చూసిన హాస్టల్లో విద్యార్థులు ఆందోళన బాట పడుతున్నారన్నారు. పేద విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉండి పోరాటం చేస్తుందన్నారు. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల బాట పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం విజయోత్సవాలను కాకుండా విద్యార్థుల భవిష్యత్‌పై దృష్టి పెట్టి హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించాలన్నారు. మానుకోట జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ స్థానిక హాస్టళ్ల సమస్యలపై స్పందించాలని, వెంటనే కలెక్టర్ సైతం నిరంతరం హాస్టల్స్‌ను పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం స్టాల్స్‌ను ప్రారంభించి, విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, ఎంఈవోలు, హెచ్ఎంలు, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నెల్లికుదురు, నవంబర్ 30 : తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగిన యువకుడు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై చిర్ర రమేశ్ బాబు కథనం ప్రకారం.. మండలంలోని ఎర్రబెల్లిగూడేనికి చెందిన గడ్డం రాజు(24) మద్యానికి బానిసై ఖాళీగా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం తల్లిదండ్రులు రాజును పొలం పనులకు రావాలని మందలించారు. దీంతో మనస్తాపానికి గురై పురుగుల మందుతాగాడు. గమనించిన తల్లిదండ్రులు వరంగల్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాజు మృతి చెందాడు. మృతుడి తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సోమ్లాతండాలో మరొకరు..

మహబూబాబాద్ రూరల్ : అప్పుల బాధతో పురుగుల మందు తాగిన మండలంలోని సోమ్లా తండాకు చెందిన గుగులోతు రాజు(49) దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రూరల్ ఎస్సై దీపిక కథనం ప్రకారం.. రాజు ఇటీవల తన కూతురుకు పెండ్లి చేశాడు. దాని కోసం అప్పులు చేశాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 17న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

'మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30 : మానుకోట మున్సిపాలిటీ పరిధి బేతోలు గ్రామ శివారులోని ఉర్సు గుట్టపై ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బేతోలు గ్రామస్తులు షేక్ ఖాదర్ బాబా, జావిద్, ఖాజా, జబ్బార్ కోరారు. శనివారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్సు గుట్టపై సుభాని దర్గాలో ప్రతి శుక్రవారం ప్రార్థనలు చేస్తామని, కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఎర్రమట్టిని అక్రమంగా గుట్ట చుట్టూ తోడడంతో గుంతలు పడుతున్నాయని తెలిపారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, వెంటనే మట్టి తవ్వకాలు నిలిపివేసి, ఉర్సు గుట్టను కాపాడాలని కలెక్టర్‌ను కోరారు.

మోడల్ స్కూల్‌లో తనిఖీ

కేసముద్రం, నవంబర్ 30 : మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌ను శనివారం తహసీల్దార్ ఎర్రయ్య, ఎంఈవో యాదగిరి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, మెనూ, బియ్యం, భోజన పదార్థాలు, శుభ్రతపై సిబ్బంది సూచనలు, సలహాలను అందించారు. మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ ఉన్నారు.

చిన్నారులకు బియ్యం అందజేస్తున్న రఘు

అనాథ చిన్నారులకు చేయూత

కురవి, నవంబర్ 30 : మండలంలోని బలపాల గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులు నాగమణి, సుమలతకు ఒక యువకుడు చేయూతనిచ్చాడు. కురవికి చెందిన ఇన్‌స్టాగ్రామ్ యువకుడు గంగరబోయిన రఘు తన ఫాలోవర్ దుబాయ్‌లో ఉండే ప్రశాంత్ సహకారంతో 50 కిలోల బియ్యాన్ని చిన్నారుల అమ్మమ్మ నక్క గుర్వమ్మకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో రొయ్యల నాగేశ్వర్‌రావు, బండారి కార్తీక్, గూడూరు సంతోష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

తొర్రూరు, నవంబర్ 30 : తొర్రూరుకు చెందిన కుర్ర శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి తొర్రూరు మొబైల్ షాప్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జూలూరి కిరణ్, సభ్యులు రాజ్‌కుమార్, కృష్ణ, సందీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు, యువత

భారీ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న యువత

నివాళులర్పిస్తున్న సత్యవతి రాథోడ్

డోర్నకల్, నవంబర్ 30 : డోర్నకల్ మున్సిపాలిటీ యాదవ్‌నగర్‌కు చెందిన ఆర్మీ జవాన్ కొదిరిపాక సతీశ్(34) పశ్చిమబెంగాల్‌లోని కలకత్తా ఆర్మీబేస్ క్యాంపులో బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం అంతిమయాత్ర నిర్వహించగా, పట్టణ ప్రజలు అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు. నాయకులు, యువత, ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ జెండాలతో పాల్గొన్నారు. బ్యాంక్ స్ట్రీట్, పాత డోర్నకల్, సుభాష్ స్ట్రీట్, రైల్వే స్టేషన్, మెయిన్ రోడ్డు, మసీదుసెంటర్‌ను నుంచి యాదవ్‌నగర్‌లోని శ్మశానవాటిక వరకు అంతమయాత్ర సాగింది. సతీశ్ తల్లి ఎల్లాబాయి, భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు, బంధువుల రోదన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. యాదవ్‌నగర్ శ్మశాన వాటికలో ఆర్మీజవాన్ల ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేశారు. డోర్నకల్ సీఐ భూక్యా రాజేశ్, ఎస్సై ఉమ టాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అంతిమయాత్రలో మహబూబాబాద్ ఏఎంసీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

అండగా ఉంటాం.. : ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

సతీశ్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సతీశ్ తల్లి ఎల్లాబాయి, భార్య లక్ష్మికి ధైర్యం చెప్పి ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆమె వెంట మహబూబాబాద్ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

గార్ల : ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

డోర్నకల్/గార్ల/చిన్నగూడూరు/కురవి/తొర్రూరు/నెల్లికుదురు, నవంబర్ 30 : గురుకుల పాఠశాలలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. మహబూబాబాద్‌లో పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విజ య్, ఆసిఫ్, సోహెల్, రాజు, జ్యోతి, ప్రవళిక పాల్గొన్నారు. డోర్నకల్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేశ్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. గార్లలో పీడీఎస్యూ మండల కార్యదర్శితో కలిసి ధర్నా నిర్వహించారు. తోకల ఉదయ్, పవన్, సతీశ్, రాజేశ్, తరుణ్ పాల్గొన్నారు. అలాగే, చిన్నగూడురులో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహేశ్, వీరన్న, తరుణ్ పాల్గొన్నారు. కురవిలో కొలిపాక వీరేందర్, శరత్, నరేశ్, వంశీ, పవన్, అరుణ, సమత పాల్గొన్నారు. తొర్రూరులో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బందు మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ నాయకులు సంతోష్ కుమార్, రాంచరణ్, శివశంకర్, నరేశ్, రాహుల్, సాయి పాల్గొన్నారు. నెల్లికుదురులో పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు ఇరుగు స్టాలిన్, జస్వంత్, సాయి, అరవింద్, సంజయ్, వివేక్ పాల్గొన్నారు.

ఖైదీలకు అందించే భోజనం విద్యార్థులకు అందించలేరా?

నర్సింహులపేట, నవంబర్ 30 : ఖైదీలకు అందించే భోజనం కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందా? అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఎల్ విజయ్ కాంత్ ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు రూ.8తో నాణ్యమైన భోజనం ఎలా తయారు చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, మహేందర్ పాల్గొన్నారు.

నేడు మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం మహిళా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోయేషన్ అధ్యక్షుడు మద్ది వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంద వీరన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మహిళ క్రీడాకారులు తమ ఆధార్‌కార్డులతో హాజరుకావాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ఈ నెల 7,8న హైదరాబాద్‌లో పోటీలు ఉంటాయని తెలిపారు.

థియేటర్‌లో షూటింగ్ చేస్తున్న చిత్ర యూనిట్

సినిమా షూటింగ్ సందడి

కేసముద్రం, నవంబర్ 30 : మండల కేంద్రంలోని మోహన్ థియేటర్‌లో శనివారం సినిమా షూటింగ్ నిర్వహించారు. ఎస్‌వీఎస్ ప్రొడక్షన్స్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ సారాయి దుకాణం అనే సినిమాలోని సన్నివేశాలను షూట్ చేశారు. ఈ సినిమాలో నలుగురు హీరోలు, ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నట్లు డైరెక్టర్ నరసింహ నంది తెలిపారు. షూటింగ్‌ను స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

కొనుగోలు కేంద్రాల్లో మోసాలు అరికట్టాలి

కొత్తగూడ, నవంబర్ 30 : కొనుగోలు కేంద్రాల్లో తుకాల్లో మోసాలను అరికట్టాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ముస్మి, ఎదుళ్లపల్లి, గోవిందాపురం, పొగుళ్లపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పరిశీలించారు. కిలోన్నర వరకు రైతుల నుంచి ధాన్యం తీసుకోవడం సరికాదన్నారు. నాయకులు బూర్క వెంకటయ్య, యాదగిరి, యుగేంధర్, సోమన్న, శ్రీశైలం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు

రగ్బీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు స్పందన, హనుకు

సెపక్ తాక్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

డోర్నకల్, నవంబర్ 30 : రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు చిల్కోడు మోడల్ స్కూల్ విద్యార్థులు సీహెచ్ స్పందన, హనుకును ఎంపిక కాగా, పీడీ గోవర్ధన్‌తోపాటు ప్రిన్సిపాల్ కృష్ణభాను, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు లావణ్య, సన, మహేశ్వరి, వేద శ్రీ, స్వాతీ, నవ్య, వెంకటేశ్, రమేశ్ కూడా పోటీలకు ఎంపిక కాగా, హెచ్ఎం బండి నరసింహారావు, పీఈటీ రవి కుమార్ అభినందించారు.

రాష్ట్రస్థాయి సెపక్ తాక్ర పోటీలకు..

నెల్లికుదురు : రాష్ట్రస్థాయి సెపక్ తాక్ర పోటీలకు నెల్లికుదురు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం మిట్టకోలు రవి తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులు ఎం రితిశ్, బీ సుమన్, జీ భరత్, బీ అశోక్, జీ కార్తీక్‌తోపాటు పీఈటీ ఐలయ్యను ఉపాధ్యాయులు సన్మానించారు. కామారెడ్డిలో ఆదివారం నుంచి 3 వరకు జరిగే పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున విద్యార్థులు పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం జలగం శ్రీనివాస్, పీడీ చెడుపల్లి ఐలయ్య, స్టాఫ్ సెక్రటరీ సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

దంతాలపల్లి, నవంబర్ 30 : మండలంలోని పెద్ద ముప్పారంలో కార్తీక మాసం సందర్భంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణ్యం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని దీపాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, హిమబిందు పాల్గొని అన్నదానం నిర్వహించారు.

వసతి గృహాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30 : జిల్లాలోని వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 1,348 ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. రోజు హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు పురుషోత్తం, వెంకటేశ్వర్లు, నరేశ్, రవీందర్ పాల్గొన్నారు. అలాగే, జిల్లాలో స్త్రీ పురుషుల నిష్పత్తి సమానంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. మినీ సమావేశ మందిరంలో అధికారులతో ఆయన మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు గుర్తిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్త్రీ,పురుషుల నిష్పత్తి తక్కువగా ఉన్న గ్రామాల్లో కళాజాత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు పాల్గొన్నారు.

నిమోనియా లక్షణాలపై నిర్లక్ష్యం వద్దు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30 : ఐదేళ్ల లోపు పిల్లలకు నిమోనియా లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పీహెచ్ సీలకు తీసుకు